



అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..






సంపుటి - 2 సంచిక -3 బుధవారం 26 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# 5 లక్షల మందికి ఉపాధే లక్ష్యం

**ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ**

**లైఫ్ సైన్సెస్ రంగంలో గణనీయమైన ప్రగతి**

**బయో ఏషియా సదస్సుతలో సిఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,ఫిబ్రవరి25(జర్నలిస్ట్ వార్త):
ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్త్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా-2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మిగతా 2లో...

# బురద తీయడం సవాలే

**11వ కిలోమీటర్ నుండి 13.50 కిలోమీటర్ వరకు బురద**

**11.50 కిలోమీటర్ వరకు వెళ్లి వెనక్కి వచ్చిన రక్షణ సిబ్బంది**

**కన్వేయర్ బెల్టుతో బురదను తొలగించాలని భావిస్తున్న సహాయక సిబ్బంది**



2లో.

# మార్చి 1న లక్ష రేషన్‌కార్డులు

**ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్ జిల్లాల్లో పంపిణీ కోడ్ కారణంగా ఈ మూడు జిల్లాలకే పరిమితం మార్చి 8తరువాత మిగతా జిల్లాల్లో పంపిణీ మంత్రి పొన్నం ప్రభాకర్ ట్వీట్**

హైదరాబాద్ : తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీపై ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారందరికీ లక్ష కొత్త రేషన్ కార్డులను ఒకే రోజున పంపిణీ చేయనుంది. సంక్రాంతి, జనవరి 26 అంటూ రేషన్ కార్డుల పంపిణీని వాయిదా వేస్తూ వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టకేలకు ముహూర్తం నిర్ణయించింది. మార్చి 1న కొత్త కార్డులను పంపిణీ చేయనున్నారు. తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వక సంవత్సరాలు గడుస్తుండడంతో తెలంగాణ ప్రజలు కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. జనవరి 26న రాష్ట్రవ్యాప్తంగా 16,900 కుటుంబాలకు కొత్త రేషన్



కార్డులు పంపిణీ చేయగా మార్చి 1న ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో హైదరాబాద్ జిల్లాల్లో పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. రాష్ట్రంలో 2014 నుంచి కొత్త కార్డులు జారీ చేయలేదు. ఈ క్రమంలో లబ్ధిదారుల సంఖ్య చాలా పెరిగింది. మిగతా 2లో...

# ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాదంపై జ్యూడీషియల్ కమీషన్ వేయాలి: కెటిఆర్

**హైకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలోకమిషన్ వేయాలి**

**జియోలాజికల్ సర్వే నిపుణులఅనుమతి తీసుకోకుండానే పనులుప్రారంభించడం దారుణం**

**ప్రభుత్వనిర్లక్షానికి ఇది పరాకాష్ట**

**బిఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

హైదరాబాద్ : ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాదంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో జ్యూడిషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిగతా 2లో...



# ఇక పాఠశాలల్లో తెలుగు తప్పనిసరి

**సిబిఎస్ఇ, ఐసిఎస్ఇ, ఐబి సహా అన్నిపాఠశాలల్లో తప్పనిసరి సబ్జెక్ట్‌గా తెలుగు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**



హైదరాబాద్,ఫిబ్రవరి25(జర్నలిస్ట్ వార్త):
రాష్ట్రంలో అ న్ని పాఠశాలల్లో తెలుగు సబ్జెక్ట్‌ను తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సిబిఎస్ఇ, ఐసిఎస్ఇ, ఐబి సహా ఇ తర బోర్డు పాఠశాలల్లో అమలు చేయాలని ఆదేశించింది. తెలుగును తప్పనిసరి సబ్జెక్ట్ గా పేర్కొంటూ మంగళవారం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు. 9వ తరగతి విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరం నుంచి, పదో తరగతికి 2026 27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విద్యాశాఖ తాజా ఉత్తర్వుల ప్రకారం ఇకపై అన్ని సిలబస్‌కు సంబంధించిన పా ఠశాలల్లో తెలుగు కూడా ఒక సబ్జెక్ట్ కింద ఉండనుంది.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామంటే స్వాగతిస్తాం

**: బండి సంజయ్**

**రేషన్ కార్డుల ప్రకారం రాష్ట్రంలో 4.3 కోట్ల జనాభా ఉందన్న బండి సంజయ్**

హైదరాబాద్,ఫిబ్రవరి25(జర్నలిస్ట్ వార్త):
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటే తాము స్వాగతిస్తామని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కులగణనకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకం కాదని ఆయన తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, రేషన్ కార్డుల లెక్క ప్రకారం రాష్ట్రంలో 4.3 కోట్ల మంది జనాభా ఉన్నారని ఆయన వెల్లడించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో 3.7 కోట్ల మంది మాత్రమే ఉన్నారని ఆయన అన్నారు. మిగిలిన 60 లక్షల మంది ఏమయ్యారో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే



మంచిదేనని, కానీ ముస్లిం రిజర్వేషన్లు పది శాతం కలుపుకొని 42 శాతం అంటున్నారని, అప్పుడు బీసీలకు 32 శాతమే అవుతుందని ఆయన అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, ఉపాధి రంగాల్లో బీసీలకు ఇప్పటి వరకు 27 శాతం ఇస్తున్నారని, ఇప్పుడు 32 శాతం అంటే

# తెలంగాణకు ఎక్కడ అడ్డుపడ్డానో రుజువు చేయగలవా

**సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



2లో.

# ఎస్సీ వర్గీకరణకు త్వరలో చట్టబద్ధత

**వర్గీకరణలో ఎవరివాటా వారికి దక్కుతుంది**

**సిఎం రేవంత్ సాహసోపేత నిర్ణయంతోనే సాధ్యం**

**మాదిగ అమరుల కృతజ్ఞత సభలో మంత్రి దామోదర**


2లో.

# ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ వాయిదా మార్చి 1 నుంచి ప్రారంభం

2లో.

# మార్చి 1న లక్ష రేషన్‌కార్డులు

(మొదటి పేజి తరువాయి)
ఈ పది సంవత్సరాల్లో పెళ్లి చేసుకుని అత్తగారింటికి వచ్చిన కోడళ్లు, కొత్తగా జన్మించిన పిల్లలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. ఇది వరకే ప్రజాపాలన, గ్రామ సభల్లో అప్లికేషన్లు పెట్టుకో, ఇటీవల మీ సేవ కేంద్రాల ద్వారా కూడా అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. మార్చి 1 న మూడు జిల్లాల పరిధిలో దాదాపు లక్ష మందికి పైగా కొత్తగా రేషన్‌కార్డులు ఇవ్వనున్నారు. కొత్త జిల్లాల ప్రకారంగా వికారాబాద్ జిల్లాలో ఇరవై రెండు వేలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 15 వేలు, వనపర్తి జిల్లాలో 6 వేలు, నారాయణపేట జిల్లాలో 12 వేలు, మహబూబ్‌నగర్ జిల్లాలో 13 వేలు, గద్వాల జిల్లాలో 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 6 వేలు, రంగారెడ్డి జిల్లాలో 24 వేలు, హైదరాబాద్ నగరంలో 285 మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.మూడు జిల్లాల్లో కొత్త కార్డుల పంపిణీ : రాష్ట్రంలోని ఉమ్మడి ఏడు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ప్రస్తుతానికి మూడు జిల్లాల్లో కొత్త కార్డుల పంపిణీకి ప్రభుత్వం సిద్ధమైంది. మార్చి 8 తరువాత మిగతా జిల్లాల్లోనూ కొత్త కార్డుల జారీ ప్రక్రియ ఉంటుందని అధికారులు తెలిపారు. మార్చి 1న మూడు జిల్లాల పరిధిలో దాదాపు 1.12 లక్షల మందికి కొత్తగా రేషన్‌కార్డులు ఇవ్వనున్నారు. కొత్త జిల్లాల ప్రకారంగా వికారాబాద్ జిల్లాలో 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 15 వేలు, వనపర్తి జిల్లాలో 6 వేలు, నారాయణపేట జిల్లాలో 12 వేలు, మహబూబ్‌నగర్ జిల్లాలో 13 వేలు, గద్వాల జిల్లాలో 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 6 వేలు, రంగారెడ్డి జిల్లాలో 24 వేల మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేశార్న హైదరాబాద్ నగరంలో కేవలం 285 మందినే గుర్తించారు. నగరంలో ఇంకా 83 వేల కుటుంబాలను పరిశీలించాల్సి ఉందని పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు.
ఈ జిల్లాల్లో మాత్రం మార్చి 8 తర్వాత : రాష్ట్రంలోని ఉమ్మడి ఏడు(మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, నల్గొండ) జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో, ప్రస్తుతానికి ఈ మూడు(హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ) జిల్లాల్లో కొత్త కార్డుల పంపిణీకి సర్కార్ సిద్ధమైంది. మార్చి 8 తరవాత మిగతా జిల్లాల్లోనూ కొత్త కార్డుల జారీ ప్రక్రియ ఉంటుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.
గృహిణి పేరుమీద రేషన్ కార్డులు : కొత్త రేషన్ కార్డుపై ప్రభుత్వ లోగోతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రాలు ఉండే అవకాశం ఉంది. రేషన్ షాపు నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, అడ్రస్ తదితర సమాచారంతోపాటు, ఆధునిక సాంకేతికతగా బార్ కోడ్ లేదా క్యూఆర్ కోడ్ పొందుపరిచే యోచనలో ఉన్నారు. రేషన్ షాపుల్లో బార్ కోడ్ స్కానింగ్, బయోమెట్రిక్ విధానం ద్వారా నిత్యావసర సరఫరా సౌలభ్యం కల్పించాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోంది. ఈ విధానం అమలులోకి వస్తే పారదర్శకత పెరిగి, అనర్హులకు రేషన్ సరఫరా నివారించేందుకు వీలవుతుంది. ప్రభుత్వం ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరుమీద అందజేస్తోంది. రేషన్ కార్డులను కూడా గృహిణి పేరుమీద జారీ చేయాలని నిర్ణయించింది. ఈ చర్య ద్వారా కుటుంబాలకు సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయని భావిస్తున్నారు.

# 5 లక్షల మందికి ఉపాధే లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)
ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. మేము ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, శాస్త్ర, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్ల సమూహాన్ని తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని కూడా ఏర్పాటు చేసుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలో ఇప్పుడు హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. కోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకూ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. ప్రపంచం నలుమూలాల నుంచీ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్.. ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి ఏపీలోని




సీ పోర్టుకు అనుసంధానించేందుకు ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తాం. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. నిన్ననే హైదరాబాద్‌లో ఆమ్జెన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది మా సహకారానికి నిదర్శనం. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలు అన్నింటినీ ఆహ్వానిస్తున్నాం. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికలోనూ తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలోనూ రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదాపు 150పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలు అభివృద్ధి చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని ఆశిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి. జర్మన్ కంపెనీ మి÷-టలెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించింది. ఈ వేదిక పైనుంచి మరో నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నాం. 25 సంవత్సరాల్లో ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా హైదరాబాద్ పేరు నిలుపుకుంది. గతేడాది ఏఐ హెల్త్‌కేర్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించాం. దేశవిదేశాల నుంచి బయో ఏషియా సదస్సుకు హాజరైన ప్రముఖుల గొప్ప మనస్సుకు అభినందనలు. మీరందరూ తెలంగాణను అనువైన వేదికగా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నా. జీనోమ్ వ్యాలీ ఎక్స్‌లెన్స్ అవార్డ్ పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని' చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ ప్రమాదంపై జ్యూడీషియల్ కమీషన్ వేయాలి: కెటిఆర్

(మొదటి పేజి తరువాయి) జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నిపుణుల అనుమతి తీసుకోకుండానే టన్నెల్ పనులు ప్రారంభించారన్న వార్తల నేపథ్యంలో ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థత, అనుభవరాహిత్యమే కారణమని ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఈ దుర్ఘటనలో చిక్కుకుని ఎనిమిది మంది కార్మికులు ప్రాణాల కోసం కొట్టుమిట్టాడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం హెలికాప్టర్లలో ఎన్నికల ప్రచారం చేస్తూ బిజీగా ఉన్నారని విమర్శించారు. సహాయక చర్యలను పర్యవేక్షించే తీరిక ముఖ్యమంత్రి లేదా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 14 నెలల కాలంలో మూడు భారీ ప్రమాదాలు జరిగాయని, అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు.
ఖమ్మంలో పెద్దవాగు పూర్తిగా కొట్టుకుపోయిందని, హైదరాబాద్‌కు తాగునీటి సరఫరా కోసం నిర్మిస్తున్న సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిపోయి వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. తాజాగా, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్‌ఎల్‌బిసి) పనుల్లో భాగంగా నిర్మిస్తున్న టన్నెల్ కూలిపోవడంతో ఎనిమిది మంది కార్మికులు లోపల చిక్కుకున్నారని, 72 గంటలు గడిచినా ఇంకా వారిని బయటకు తీసుకురాలేకపోయారని వస్తున్న వార్తలపై కెటిఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏ చిన్న సంఘటన జరిగినా రాజకీయ లబ్ధి కోసం 'లక్షల కోట్ల అవినీతి, వేల కోట్ల అవినీతి' అంటూ నానా యాగీ చేసిన కాంగ్రెస్ నాయకులు, కొంతమంది మేధావులు ఇప్పుడు ఏం చెప్తారని ప్రశ్నించారు.

### ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట

జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నిపుణుల అనుమతి తీసుకోకుండా, ఆ సంస్థ ఇంజనీర్లు గ్రీన్ సిగ్నల్ ఇవ్వకముందే టన్నెల్ పనులు ప్రారంభించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని కెటిఆర్ వ్యాఖ్యానించారు. నిజానిజాలను నిగ్గు తేల్చేందుకు జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు.
ఈ జ్యూడీషియల్ కమీషన్‌తో విచారణ జరిపి సుంకిశాల రిటైనింగ్ వాల్ ఎందుకు కూలింది..?.. ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాదానికి కారణాలను రాష్ట్ర ప్రజలకు తెలియచేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఒకవైపు సహాయ కార్యక్రమాలను వేగవంతంగా చేపడుతూనే, ఈ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం, ఆర్మీ, ఇతర సంస్థల సహకారంతో ఎస్-ఎల్‌బిసి టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను వెంటనే రక్షించేందుకు ప్రభుత్వం మరింత చొరవ చూపాలని కెటిఆర్ కోరారు.

## తెలంగాణకు ఎక్కడ అడ్డుపడ్డానో రుజువు చేయగలవా

### సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




హైదరాబాద్,ఫిబ్రవరి25(జర్నలిస్ట్ వార్త):
రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే తాను ఎప్పుడు ఎక్కడ తెలంగాణకు అడ్డుపడ్డానో రుజువు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పదవుల కోసం పార్టీలు మారి కాళ్లు పట్టుకొనే వాడిని తాను కాదని తేల్చిచెప్పారు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉంది.. ఆయన ఎలాంటి విచారణ చేస్తారో చేసి తమకు అప్పగించాలని కిషన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా విమర్శలు చేయడం వల్లనే తాను గట్టిగా సమాధానం ఇవ్వాల్సి వస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తన రాజకీయ జీవితంలో ఏనాడూ పదవుల కోసం పాకులాడలేదని స్పష్టం చేశారు. దేశం మీద భక్తితో, జెండా మీద గౌరవంతో బీజేపీలో మాములు కార్యకర్తగా వచ్చి ఈ స్థాయికి వచ్చానని అన్నారు. కేంద్రమంత్రి హోదాలో ఉన్న తనను పట్టుకొని తెలంగాణకు అడ్డుపడ్డ వ్యక్తి అంటూ మాట్లాడటం రేవంత్ దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు సరికాదన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు త్వరలో చట్టబద్ధత

### మాదిగ అమరుల కృతజ్ఞత సభలో మంత్రి దామోదర

హైదరాబాద్,ఫిబ్రవరి25(జర్నలిస్ట్ వార్త): త్వరలోనే ఎస్సీ వర్గీకరణ చట్టం తేబోతున్నాం అని, వర్గీకరణలో ఎవరి వాట వాళ్లకు అందుతుందని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సుప్రీంకోర్టు కోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే సభలో అమలుకు నిర్ణయం తీసుకోవడం మాములు విషయం కాదని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. మార్చి 3న రవీంద్ర భారతిలో మాదిగల కృతజ్ఞత సభ ఉంటుందని మంత్రి దామోదర తెలిపారు. బేగంపేటలోని హోటల్ హరిత ప్లాజాలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. ఈ సభకు మంత్రి దామోదర, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్యే వీరేశం హాజరయ్యారు.ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరులైన వారికి మంత్రి దామోదర రాజనర్సింహ నివాళులు అర్పించారు. వర్గీకరణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యుల కాళ్లను మంత్రి కడిగారు. ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలకు ఐదు లక్షల ఆర్థిక సాయం అందించనున్న తెలిపారు. మంత్రి దామోదర మాట్లాడుతూ? 'వర్గీకరణ ఉద్యమం అసహనం, అభద్రతల నుండి వచ్చింది. పోరాటం ఎవరికి వ్యతిరేకం కాదు . వర్గీకరణ కోసం ప్రాణాలు అర్పించిన వారి త్యాగం జాతికి కనువిప్పు. ఉప కులాల అందరికీ న్యాయం జరగాలి. సుప్రీంకోర్టు కోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే సభలో అమలుకు నిర్ణయం తీసుకోవడం మాములు విషయం కాదు. ఆ నిబద్ధత సీఎం రేవంత్ రెడ్డికి ఉంది. ఎవరు ఎన్ని వంకలు పెట్టినా.. ఏక సభ కమిషన్ అద్భుతమైన నివేదిక ఇచ్చింది. 52 లక్షల జనాభా ఉంటే.. 33 కులాలు ముట్టుకోలేదు. త్వరలోనే వర్గీకరణ చట్టం తేబోతున్నాం. వర్గీకరణలో ఎవరి వాట వాళ్ళకు అందుతుంది. అందుకు రేవంత్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. అబద్దాలు, మోసం ఎక్కువ కాలం పని చేయవని అన్నారు. అమరవీరుల వల్లనే మాదిగల వర్గీకరణ సాధ్యమైందని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అందరం అండగా ఉండాలన్నారు. 30 ఏండ్లుగా ఎదురుచూస్తున్న వారి కల నిజం అవుతుందని, అమరవీరుల స్మారకం ఏర్పాటు చేయాలని మోత్కుపల్లి చెప్పుకొచ్చారు. మాదిగ, అనుబంధ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సంస్మరణ సభ జరిగింది. కాలే యాదయ్య, తోట లక్ష్మీ కాంతారావు, డాక్టర్ ఏ చంద్రశేఖర్, మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్, మాజీ ఎంపీ పసునూరు దయాకర్ సహా మాదిగ, మాదిగ అనుబంధ కులాల ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# బురద తీయడం సవాలే

హైదరాబాద్,**ఫిబ్రవరి 25 ప్రజావినికిడి:**ఎస్ఎల్‌బీసీ సొరంగంలో బురద పరిస్థితిని జీఎస్ఐ, ఎన్డీఆర్ఎఫ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ బురదను బయటకు తీయడం సవాలేనని నిపుణులు భావిస్తున్నారు. ఈ సొరంగంలో చాలా మేరకు బురద పేరుకున్నట్లుగా నిపుణులు భావిస్తున్నారు. బురదతో పాటు అధిక నీరు సహాయక చర్యలకు ఇబ్బందికరంగా మారింది. 11వ కిలోమీటర్ నుండి 13.50 కిలోమీటర్ వరకు బురద పేరుకుపోయి ఉందని గుర్తించారు. వివిధ ఏజెన్సీలకు చెందిన రక్షణ బృందాలు 11.50 కిలోమీటరు వరకు వెళ్లి వెనక్కి వచ్చాయి. సొరంగం 13.50 కిలోమీటర్ వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్ ఉంది. 11.50 కిలోమీటర్ నుండి ఎయిర్ సప్లై పైప్ లైన్ వ్యవస్థ ధ్వంసమైనట్లుగా గుర్తించారు.ఎస్ఎల్‌బీసీ సొరంగంలో 200 మీటర్ల వరకు 15 అడుగుల ఎత్తులో బురద ఉందని నిపుణలు గుర్తించారు. అలాగే, సొరంగంలో 3,600 నుండి 5,000 లీటర్ల మేర నీటి ఊట ఉన్నట్లుగా గుర్తించారు. ప్రస్తుతం 10 వేల క్యూబిక్ మీటర్ల బురద ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.బురదను బయటకు తీయడం సవాలుగా మారినప్పటికీ, కన్వేయర్ బెల్టుతో బయటకు తీయాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కన్వేయర్ బెల్టుకు మరమ్మతులు చేస్తున్నారు. రేపు సాయంత్రానికి మరమ్మతులు పూర్తయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. కన్వెయర్ బెల్టుతో గంటకు 800 టన్నుల బురదను బయటకు తోడే అవకాశం ఉంది.

## ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ వాయిదా మార్చి 1 నుంచి ప్రారంభం

హైదరాబాద్**ఫిబ్రవరి 25 ప్రజావినికిడి:**
రాష్ట్రంలో మం గళవారం (ఫిబ్రవరి 25) నుంచి ప్రారంభం కావాల్సిన ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ వాయిదా పడింది. బి.టెక్, బి.ఫార్మసీతో పాటు బిఎస్‌సి అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వ హించే ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ మార్చి 1 నుంచి మొదలవుతుందని కన్వీనర్ డీన్‌కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. గతంలో ప్రక టించిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం సా యంత్రం 4.45 గంటల నుంచి దరఖాస్తులు స్వీకరించాల్సి ఉండగా, తాజాగా నిర్ణయం ప్ర కారం మార్చి 1(శనివారం) నుంచి దరఖా స్తు లు స్వీకరించినున్నట్లు వెల్లడించారు.

## 41 ఏళ్ల తర్వాత.. కాంగ్రెస్ మాజీ ఎంపీకి జీవితఖైదు శిక్ష



న్యూఢిల్లీ ఫిబ్రవరి25(జర్నలిస్ట్ వార్త): 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల సందర్భంగా ఒక హత్య కేసులో కాంగ్రెస్ మాజీ ఎంపి సజ్జన్ కుమార్‌కు ఢిల్లీలో ఒక న్యాయస్థానం మంగళవారం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 1984 నవంబర్ 1న జస్వంత్ సింగ్, అతని కుమారుడు తరుణ్‌దీప్ సింగ్ హత్యలకు సంబంధించి ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా తీర్పు వెలువరించారు. వివరణాత్మక తీర్పు ఇంకా అందవలసి ఉన్నది. కోర్టు ఈ నెల 12న సజ్జన్ కుమార్‌ను ఆ నేరానికి దోషిగా నిర్ధారించి, ఆయన మానసిక స్థితి మదింపుపై తీహార్ సెంట్రల్ జైలు నుంచి ఒక నివేదికను కోరింది. మరణ శిక్ష విధించవలసిన కేసుల్లో అటువంటి నివేదికను తెప్పించుకోవాలని సుప్రీం కోర్టు ఉత్తర్వు జారీ చేసిన దృష్టా కోర్టు ఆ నివేదిక కోసం అడిగింది. హత్యా నేరానికి గరిష్ఠంగా మరణ శిక్ష, కనిష్ఠంగా జీవిత ఖైదు విధించవలసి ఉంటుంది.ఫిర్యాదీ జస్వంత్ భార్యతో పాటు ప్రాసిక్యూషన్ సజ్జన్ కుమార్‌కు మరణ శిక్ష విధించాలని కోరింది. సజ్జన్ కుమార్ ప్రస్తుతం తీహార్ జైలు నిర్బంధంలో ఉన్నారు. పంజాబీ బాగ్ పోలీస్ స్టేషన్ ఆదిలో కేసు నమోదు చేసినప్పటికీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఆ తరువాత దర్యాప్తును చేపట్టింది. సజ్జన్‌పై 'ప్రాథమికంగా ఆధారాలు' ఉన్నాయని కోర్టు 2021 డిసెంబర్ 16న నిర్ధారించి ఆయనపై అభియోగాలను నమోదు చేసింది.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్యకు ప్రతీకారంగా మారణాయుధాలు ధరించిన భారీ జన సమూహం సిక్కుల ఆస్తులపై పెద్ద ఎత్తున లూటీలు, దహన కాండ, విధ్వంసానికి పాల్పడింది. జనం గుంపు ఫిర్యాదీ, జస్వంత్ భార్య ఇంటిపై దాడి జరిపి, వస్తువులు లూటీ చేయడంతో పాటు లోపల ఉన్న పురుషులను హతమార్చి, వారి ఇంటిని దగ్ధం చేసిందని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. సజ్జన్ కుమార్ 'స్వయంగా పాల్గొనడమే కాకుండా గుంపునకు నాయకత్వం వహించినట్లు ప్రాథమికంగా అభిప్రాయానికి' రావడానికి తగినన్ని ఆధారాలు ఉన్నాయని కోర్టు కనుగొన్న తరువాత ఆయనపై విచారణ ప్రారంభించింది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామంటే స్వాగతిస్తాం

ఐదు శాతమే పెరిగినట్లు అవుతుందని విమర్శలు గుప్పించారు. 42 శాతం బీసీలకు అని చెప్పి, 10 శాతం ముస్లింలకు ఇస్తున్నారని ఆయన అన్నారు.రాష్ట్రంలో 3.90 కోట్ల ఆధార్ కార్డులు ఉన్నాయని, ఆధార్ కార్డు తీసుకోని వారు మరో 30 లక్షల మందికి పైగా ఉండి ఉంటారని బండి సంజయ్ అన్నారు. తెలంగాణలోని సుమారు 4.30 కోట్ల జనాభాలో ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో 3.7 కోట్లు అని ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అందుకే కులగణన తప్పు అని చెబుతున్నామని వ్యాఖ్యానించారు.

# అభిషేక ప్రియుడు శివుడు

**హైదరాబాద్, /ఫిబ్రవరి 25(జర్నలిస్ట్ వార్త):**
శివుడు అభిషేక ప్రియుడే గాకుండా.. అలాగే బిల్వదళ ప్రియుడు. శివుడు ఎలా పిలిచినా అనుగ్రహిస్తాడని అందుకే భోళాశంకరుడని పురాణాలు కూడా చెబుతున్నాయి. అందుకే అభిషేకాలు, బిల్వార్చనలను శివరాత్రినాడు విధిగా చేస్తుంటారు. పరమశివుడు లింగాకారంలో పుట్టినరోజు కావడంచేత శివుడికి ఇష్టమైన ఆ రోజున శివపూజ జరపడం మంచిదని శైవం చెబుతోంది. త్రిమూర్తులలో మూడోవాడు శివుడు. బ్రహ్మ సృష్టికర్త. విష్ణువు సంరక్షకుడు. మహాశివరాత్రి వ్రతాచరణను గురించి లింగ పురాణం పేర్కొంటోంది. వ్రత ఉద్యాపన గురించి స్కందపురాణంలో వివరంగా ఉంది. శివరాత్రి నాడు పగలంతా ఉపవాసం, రాత్రిపూట లింగార్చన, జాగరణం చేస్తారు. లింగార్చన తరువాత పార్వతీ, పరమేశ్వరుల కల్యాణం చేయడం కూడా ఓ అలవాటుగా వస్తోంది. శివరాత్రులు అయిదు రకాలు. అవి.. నిత్య శివరాత్రి, పక్ష శివరాత్రి, మాస శివరాత్రి, మహాశివరాత్రి, యోగశివరాత్రి. నిత్యశివరాత్రి అంటే ప్రతిరోజూ రాత్రిపూట చేసే శివారాధన. పక్ష శివరాత్రి అంటే ప్రతి పదిహేను రోజులకొకసారి శివార్చన కోసం నిర్దేశించిన రాత్రి. మాసశివరాత్రి అంటే ప్రతి మాసంలోనూ శివపూజకు ఉద్దేశించిన రాత్రి. మిగతా శివరాత్రులు ఏవి కుదిరినా కుదరకపోయినా ఏడాదికొకసారి వచ్చే మహాశివరాత్రినాడు శివపూజ చేయడం పుణ్యప్రదం. తెలిసైనా, తెలియకైనా కొన్ని నీళ్ళు శివలింగం మీద పోసి మరికొన్ని మారేడు దళాలు ఆ శివలింగంమీద పెడితే భోళాశంకరుడు పరవశించి అలా చేసినవారిని అనుగ్రహించిన కథలు ఎన్నెన్నో మన పురాణాల్లో కనిపిస్తున్నాయి. శివరాత్రినాటి లింగోద్భవ సమయంలో చేసే అభిషేకాలలో కూడా కొన్ని నియమాలున్నాయి. రాత్రి జాగరణం చేస్తూ నాలుగు జాములలోనూ నాలుగు సార్లు నాలుగు రకాలుగా అభిషేకాలు చేస్తుంటారు. మొదటి జాములో పాలతో అభిషేకించి, పద్మాలతో పూజచేసి పెసర పప్పు, బియ్యం కలిపి పులగం వండి శివుడికి నైవేద్యం పెడతారు. రుగ్వేద మంత్ర పఠనం జరుపుతారు. రెండో జాములో పెరుగుతో అభిషేకం, తులసీ దళార్చనచేసి, పాయసం నైవేద్యంపెట్టి యజుర్వేద మంత్రాలను చదువుతారు. మూడోజాములో నేతితో అభిషేకించి, మారేడు దళాలతో అర్చించి, నువ్వుల పొడి కలిపిన తిను బండారాలను నివేదిస్తారు. సామవేద మంత్రపఠన చేస్తారు. నాలుగో జాములో తేనెతో అభిషేకంచేసి నల్ల కలువలతో పూజించి అన్నం నివేదిస్తారు. అధర్వణ వేద మంత్రాలను చదువు తారు. ఇలా అభిషేకాలు చేసే శక్తిలేనివారు అభిషేకం చేసేటప్పుడు శివదర్శనం చేసుకున్నా పుణ్యమే నంటారు. నాలుగో జాము ముగిశాక ఉదయంపూట శివుడిని ఊరేగిస్తారు. ఇలా ఊరేగించడం వెనుక ఓ సామాజిక అంతరార్థం ఉంది. అందుకే భక్తులు శివరాత్రి రోజు అభిషేకం చేసి జాగారం చేయడం ఆనవాయితీగా వస్తోంది. శివుడు మిగతా దేవతలతో పోలిస్తే సులువగా అనుగ్రహం ఇస్తాడని నమ్మిక. శివనామంతో సర్వపాపాలు హరించుకుని పోతాయని అంటారు.



అందుకే మనదేశంలో అనే శైవాలయాలు ప్రత్యేకతను సంతరించు కున్నాయి. శివుడు లయకారకుడు. శివారాధకులకు మహాశిరాత్రి పర్వదినం. ఉపవాసం ఈ పండగ ప్రత్యేకత. శివుడు భోళా శంకరుడు కావడంతో అడకుండానే వరాలిచ్చే దేవుడుగా ప్రతీతి. శివరాత్రి రోజు ఉపవాసంతో... రాత్రి అభిషేకించి జాగారం చేస్తే ముక్తి లభిస్తుందని ఆర్యోక్తి. అందుకే శివరాత్రి జాగారాలకు ప్రాధాన్యం ఉంది. ఈశాన సంహిత ప్రకారం శివుడు అర్థరాత్రి సమయంలో తేజోలింగంగా ఆవిర్భవించాడు. అదే లింగోద్భవ కాలం. మహాశివరాత్రి మాఘమాసం కృష్ణపక్షంలో అర్ధరాత్రి ఉండే చతుర్దశి తిథినాడు వస్తుంది. చతుర్దశి ఈతిథి శివుడికి ఎంతో ప్రీతికరమైంది. అందులోనూ కృష్ణచతుర్దశి అంటే అమావాస్యకు ముందు వచ్చే చతుర్దశి తిథి మరీ ప్రీతికరమైంది. ఆ కారణంగానే ప్రతి మాసంలోనూ వచ్చే కృష్ణచతుర్దశి తిథులు మాసశివరాత్రులుగా ఉంటాయి. సంవత్సరం లోని పన్నెండు శివరాత్రులలో మాఘమాసంలో వచ్చే శివరాత్రి శివుడికి బాగా ఇష్టమైంది కాబట్టి దాన్ని మహాశివరాత్రి అని అంటారు. కాశితో పాటు జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు జరుపుతారు. వినాయక చవితి, శ్రీరామ నవమి లాంటి పండుగలలో దేవుళ్లను పగటిపూట పూజిస్తారు. శివరాత్రినాడు శివుడిని రాత్రిపూట మాత్రమే పూజించడం, మిగిలిన పండుగలలా పంచభక్ష్య పరమాన్నా లతో కాక ఉపవాస దీక్షతో శివరాత్రి పండుగను జరుపుకోవడం ఓ విశేషం. యోగి అయినవాడు తన యోగబలం చేత యోగనిద్రలోకి వెళ్లే రాత్రిని యోగ శివరాత్రి అని అంటారు. సాధారణంగా రాత్రిపూట దేవీపూజను, పగటిపూట దేవపూజను చేయడం ఒక ఆచారంగా ఉంటుంది. కానీ శివరాత్రి విషయంలో మాత్రం ఇది భిన్నంగా కనిపిస్తుంది. శివరాత్రి రోజున రాత్రిపూటే శివపూజ జరుగుతుంది. ఇలా శివ ఆరాధన రాత్రిపూట జరగడానికి ఓ కారణం కూడా ఉంది. పూర్వం ఓసారి ప్రళయం వచ్చినప్పుడు అంతా కటికచీకటిగా మారిపోయింది. ఆ సమయంలో లోక కల్యాణం కోసం పార్వతీదేవి శివుడిని గురించి తపస్సు చేసింది. ఆనాటి పార్వతి తపస్సు మెచ్చిన శివుడు ఆ చీకటిని పోగొట్టి మళ్లీ మామూలుగా రాత్రి, పగలు ఏర్పడేలా చేశాడు. దాంతో జీవులన్నీ మళ్లీ ఆనందించాయి. తాను చేసినట్లుగా అంత రాత్రివేళ శివుడిని గురించి పూజలు చేసినవారికి సర్వసుఖాలు కలిగేలా అనుగ్రహించమని పార్వతీదేవి శివుడిని ప్రార్థించింది. శివుడు అందుకు అంగీకరించాడు. పార్వతి చేసిన శివపూజకు గుర్తుగా ఆనాటి నుంచి మహాశివరాత్రి పూజా పర్వదినం ఏర్పడింది. ఎవరైనా ఏ కారణం చేతనైనా ఆలయాలకు వెళ్ళి శివదర్శనం చేసుకోలేకపోతే వారికి ఆ ఊరేగింపును చూసి పుణ్యం పొందే భాగ్యం కలుగుతుందని అంటారు.

---

# మల్లన్న దేవాలయం
# కోటి రూపాయల ఆదాయం




- ఖర్చుల వివరాలు ఇవ్వడానికి తిప్పలేంటి? - ఇస్తే బండారం బయటపడుతుందని భయమా?
- ఖర్చుల వివరాలు కావాలంటే ఆర్టిఐ ద్వారా తీసుకోవాలన్న ఈఓ
- ప్రతి 3 నెలలకోసారి ఆదాయాన్ని మాత్రమే ఎందుకు ప్రచురితం చేయాలి?
- ఖర్చుల వివరాలు ఎందుకు ప్రచారం చేయొద్దు?
- అంటే ఇప్పటివరకు ఆదాయంలో నుంచి ఒక్క రూపాయి ఖర్చు కాలేదని అర్థమా?

**ఐనవోలు/ఫిబ్రవరి 25(జర్నలిస్ట్ వార్త):**
హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం మల్లికార్జున స్వామి దేవాలయం కోటి రూపాయల ఆదాయ సామర్థ్యం ఉన్న దేవాలయంగా ప్రసిద్ధి చెందింది. అలాంటి దేవాలయానికి రీజినల్ జాయింట్ కమిషనర్ (ఆర్ జె సి) స్థాయి అధికారులే బాధ్యతలు నిర్వర్తిస్తారని సమాచారం. అలాంటిది సెకండ్ గ్రేడ్ అధికారి తక్కువ సామర్థ్యం కలిగిన దేవాలయాలకు బాధ్యత వహించాల్సిన తనకు మల్లన్న దేవాలయ బాధ్యతలు ఎలా అప్పగిస్తారు? అన్న విషయం మండల పరిధిలో ప్రశ్నార్థకమైంది. మల్లన్న దేవాలయంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి నుండి ఆదాయం లెక్కింపు చేస్తారు. ఈ క్రమంలో కార్యనిర్వహణ అధికారి వివిధ టిక్కెట్ల ద్వారా వచ్చిన ఆదాయం, హుండీ ద్వారా వచ్చిన ఆదాయమని ప్రకటన విడుదల చేస్తారు. అప్పుడు ఎలాంటి ఆర్టిఐ అవసరం లేదు. ఎందుకంటే అందులో కేవలం ఆదాయం వివరాలు మాత్రమే కనిపిస్తాయి. ఏ రకంగా ఎంత ఆదాయం వచ్చింది? దేనికి ఎంత ఖర్చు అయ్యింది? అన్న వివరాలు మాత్రం ఎప్పుడు ప్రకటించిన సందర్భాలు లేనేలేవు ఎందుకు? హోటళ్ల ద్వారా వచ్చిన ఆదాయం ఎంత? కిరాణం షాపుల ద్వారా వచ్చిన ఆదాయం ఎంత? కంగన్ హాల్ షాపుల ద్వారా వచ్చిన ఆదాయం ఎంత? సంక్రాంతి నుంచి ఉగాది వరకు



మూడు నెలల సమయం పాటు ఏర్పాటు చేసుకొని నూతన షాపుల ద్వారా వచ్చే ఆదాయం ఎంత? హుండీ ద్వారా భక్తులు వేసిన కానుకల ఆదాయం ఎంత? దాతలు సహకారం ఎంత? ఇప్పటివరకు ఖర్చుల వివరాలు ప్రకటించలేదంటే ఆయన పదవీకాలం ఏడు సంవత్సరాల పాటు ఒక్క రూపాయి ఖర్చు కాలేదని దానికి అర్థమా? ఆయన సామర్థ్యంతో దాతల సహకారం కోరి ఖర్చులు వెల్లదీశారా? మల్లన్న ఆదాయంలోని ఖర్చులు పెట్టారంటే వాటిని ఎందుకు ప్రకటించడం లేదు? ఇలా అనేక సందర్భాల్లో ఎలాంటి స్పష్టత లేకుండా లేకుండా పోయింది. ఇప్పటివరకు ఖర్చుల వివరాలలో ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడానికి గల కారణాలు ఏంటని పలు సందేహాలు వ్యక్తం అవుతున్నారు. ఏ ఏ కారణాల చేత ఎంత ఆదాయం సమకూరిందో పూర్తి వివరాలు, ఏ ఏ పనుల ద్వారా దేవాలయానికి ఆదాయాన్ని వెచ్చించారో ఖర్చుల వివరాలు ప్రకటన ద్వారా వెల్లడిస్తే వారి బండారం ఏమైనా బయట పడుతుందా? ఎందుకు భయపడుతున్నారన్న సందేహాలు ఆలయ సమీపంలో ప్రచారంగా మారాయి. ఎలాంటి భయం లేనప్పుడు, నిజాయితీగా బాధ్యతలు నిర్వర్తించినప్పుడు నేరుగా ఆదాయం వివరాలతో పాటు ఖర్చుల వివరాలు బహిర్గతం చేయాలి. ఏడు సంవత్సరాల ఇప్పటివరకు ఖర్చులు వివరాలు ఎందుకు ప్రకటించడం లేదో తెలియని పరిస్థితి పలు అనుమానాలకు దారి తీస్తోంది.

## మల్లన్న దేవాలయం ఆదాయాన్ని ప్రకటించడం వల్ల ఎవరికి ప్రయోజనం ఉంటుంది?

ప్రతి సంవత్సరం సంక్రాంతికి ప్రారంభమై ఉగాది వేడుకల వరకు నిరంతరంగా కొనసాగే మల్లన్న జాతరకు ఎంతమంది భక్తులు హాజరయ్యారు? సంవత్సరానికి ఎంతమంది భక్తుల శాతం పెరుగుతోంది? ఏ సందర్భంగా ఎంత ఆదాయం దేవాలయానికి సమకూరింది? ఏ పనుల కారణంగా ఎంత ఆదాయం ఖర్చు చేశారు? అన్న సందర్భాలపై సమావేశం ఏర్పాటు చేసి పూర్తి స్పష్టతలిస్తే బాగుంటుంది. అంతేగాని కేవలం ప్రతి మూడు నెలలకు ఒకసారి హుండీ ఆదాయం ప్రకటించడం ద్వారా ప్రయోజనం ఎవరికి ఉంటుందో? ఇక ప్రకటించే వారికే తెలియాలి, లేదా ఆ మల్లన్నకే తెలియాలి..



---

# ఫిర్యాదు మేరకు ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

- విద్యార్థులు ఉపాధ్యాయులను విచారించిన కలెక్టర్
- ప్రధానోపాధ్యాయురాలిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలి
- డీఈఓను ఆదేశించిన వరంగల్ జిల్లా కలెక్టర్

**వరంగల్/గీసుగొండ/ఫిబ్రవరి 25(జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ జిల్లా గీసుకొండ మండలం జాన్ పాక ప్రభుత్వ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆకస్మికంగా సందర్శించారు.ప్రధానోపాధ్యాయురాలు ఎలిజబెత్ రాణి ప్రవర్తనపై పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాఠశాలను సందర్శించి, ప్రధానోపాధ్యాయులు ప్రవర్తనపై ఆరా తీశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రవర్తన సరిగా లేదని, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించడం లేదని కలెక్టర్ గుర్తించి,



పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, మండల విద్యాశాఖ అధికారి ఉన్నారు.

---

# జర్నలిస్టుల సమస్యలు సిఎం దృష్టికి తీసుకెళ్తా

## : కొండా సురేఖ

**హైదరాబాద్, /ఫిబ్రవరి 25(జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యుజే టిడబ్ల్యుజెఎఫ్) నాయకులు మంత్రి కొండా సురేఖను మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా 2025 మీడియా డైరీని మంత్రికి అందజేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను హెచ్‌యుజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీశ్వర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.జర్నలిస్టుల కుటుంబాలకు ప్రభుత్వం హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల కొత్తగా ఇస్తున్న హెల్త్ కార్డులతో కలిపి జర్నలిస్టులకు హెల్తు కార్డులు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ప్రతి జర్నలిస్టుకు ప్రతి ఏటా రూ.10



లక్షల హెల్త్ ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. రైతు బీమా మాదిరి అక్రిడేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులందరికీ జర్నలిస్టు బీమా అమలు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఏదేని కారణంతో జర్నలిస్టులు చనిపోతే వారి కుటుంబాలకు కనీసం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలు అందేలా జీవిత బీమా పథకం తీసుకురావాలని తెలిపారు.





# పుట్టగొడుగుల్లా వెలిసిన ఇటుక బట్టీలు

**మామూళ్ల మత్తులో అధికారులు**



## కన్నెత్తేనా చూడని అధికారులు -విలువైన అటవి సంపద ఆవిరి

**తల్లాడ/ ఫిబ్రవరి25(జర్నలిస్ట్ వార్త):**
పట్టణాలతో పాటు గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ప్రతి ఒక్కరూ రకరకాల డిజైన్లతో చక్కటి గృహ నిర్మాణాలు చేస్తున్నారు. అలాంటి నిర్మాణాల్లో ఇటుకలు ప్రధాన భూమిక పోషిస్తాయి. ఇదే అదునుగా భావించిన ఇటుక బట్టీల వ్యాపారస్తులు అందిన కాడికి దండుకుంటున్నారు. దొడ్డి దారిలో నియోజకవర్గ పరిధిలోని తల్లాడ ,కల్లూరు, పెనుబల్లి వేంసూరు, మండలాలలో నేషనల్ హైవేతోపాటు గ్రామాల్లో ప్రధాన రహదారి జన నివాసాలకు అతి సమీపంలో ఇటుక బట్టీలు వెలిశాయి. ఇటుక బట్టీలు ఏర్పాటు చేయాలంటే మొదట గ్రామ పంచాయతీ, మైనింగ్, రెవెన్యూ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ, రవాణా శాఖ తో పాటు తదితర శాఖల అనుమతులు పొందవలసి ఉంటుంది. కానీ అవేమీ ఎక్కడ కనిపించవు. అనుమతులు ఉన్నాయని వ్యాపారస్తులు అంటే. లేవని అధికారులు అంటున్నారు. దీన్ని బట్టి చూస్తే అన్ని కూడా నిబంధనకు విరుద్ధంగా నిర్వహించినవే అని తెలుస్తుంది. ప్రజల నివాసాలకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఇటుక బట్టీలు తయారు చేయాలని నిబంధనలు ఉన్న వ్యాపారస్తులు అవేం పట్టకుండా గ్రామాల్లో కోట్ల రూపాయల వ్యాపారం సాగిస్తున్నారు. చెరువు మట్టితో ఇటుకల తయారు చేసి, అటవీ కలపతో ఆ ఇటుకలను కాల్చుతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు కన్నే త్తైనా చూడకపోవడంతో వారి చీకటి స్నేహాలకు అద్దం పడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.

### బట్టీల్లో నలుగుతున్న బాలల బ్రతుకులు...

విద్యాహక్కు చట్టం ప్రకారం 6- 14 సంవత్సరాల పిల్లలంతా పాఠశాలలోనే ఉండాలి, ఇటుకలు తయారు చేసే తల్లిదండ్రులతో పాటు పిల్లలు కూడా మట్టి పనిలో నిమగ్నమవుతున్నారు. విద్యాశాఖ కార్మిక శాఖ అధికారుల పట్టింపు లేనితనంతో పిల్లలు చదువులకు దూరమై ఇటుక బట్టీల్లోనే మగ్గుతున్నారు. ఇక ఇటుక బట్టీల వ్యాపారస్తులు తమ లక్ష్యాలని ఎలాగైనా చేరుకోవాలని అత్యాశతో, ఇటుక బట్టీల్లో పనిచేసే బాలల ద్వారా ట్రాక్టర్ నడుపుతూ ఇటుకలు రవాణా చేయడం జరుగుతుంది. మరి కొన్ని బట్టీలలో 13 సంవత్సరాల వయసుగల బాలలు మట్టి పిసికి ఇటుకలు తయారు చేస్తూ బట్టీలలో మగ్గుతున్నారని స్థానిక ప్రజలు ఒకరి నోట మరొకరు చర్చించుకుంటున్నారు. అభం శుభం తెలియని చిన్నారుల జీవితాలను ఇటుక బట్టీలలో మగ్గుతుంటే అధికారులు అటువైపు కన్నెత్తేనా చూడడం లేదని తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.

### చర్యలు తీసుకుంటాం

**మండల తాసిల్దార్ పులి సాంబశివుడు..**

ఇటుక బట్టీల్లో బాలలు పనిచేస్తున్నారన్న సమాచారం తమ దృష్టికి రాలేదని అన్నారు, బట్టీల్లో బాలలు పనిచేస్తే వారి వివరాలు సేకరించి సంబంధిత అధికారులకు సమాచారం తెలియజేసి, ఇటుక బట్టీల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

### చెరువు మట్టితో ఇటుకలు తయారీ, అటవీ కలపతో కాల్చడం...

చెరువు మట్టి తోడాలంటే రెవెన్యూ, భూగర్భ గనుల శాఖా అనుమతులు తీసుకోవాలి. అక్రమార్కులు ఎటువంటి అనుమతులు లేకుండానే అక్రమంగా రాత్రివేళ చెరువు మట్టి తోడిస్తూ బట్టీలకు తరలిస్తున్నారు. గ్రామాల్లో చోటా మోటా నాయకులతో ఒప్పందం కుదుర్చుకొని భూగర్భ వనరులకు హాని తలపెట్టే విధంగా ఒకేసారి పెద్ద పెద్ద రాసులుగా చెరువు మట్టి బట్టీలలో డంపు చేసి, అటవి కలపతో వారు తలచిన కార్యం కాని చేస్తున్నారు.

ఇటుక బట్టీల ద్వారా వెలువడుతున్న పొగతో స్థానిక ప్రజలు పంట పొలాలు మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వాపోతున్నారు. ఇటుక బట్టీలు ఏర్పాటు చేయాలంటే ముందుగా 60 నుంచి 100 మీటర్లు బట్టీల నుంచి వెలువడే పొగ బయటకు వెళ్ళడానికి తప్పనిసరిగా పొల్యూషన్ టవర్ నిర్మించాల్సిన నిబంధన అమలులో ఉంది. అయినా అవేమీ పట్టకుండా అందిన కాడికి ప్రభుత్వ వనరులు కొల్లగొట్టడమే ధ్యేయంగా ఇటుక బట్టీల వ్యాపారస్తులు పనిచేస్తున్నారు. కొందరు బట్టీల వ్యాపారస్తులు ప్రభుత్వ స్థలాలలో గుట్టు చప్పుడు కాకుండా బట్టీలు నిర్మించి అధికారులకు అడిగిన కాడికి కాసులు ముట్ట చెబుతున్నామని సాక్షాత్తు బట్టి వ్యాపారులే తెలియజేయడం అధికారుల పనితీరు స్పష్టంగా ఆగుపడుతుందని, ఇకనైనా ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలన్ని తులు డిమాండ్ చేస్తున్నారు.

## టి సి సి తల్లాడ మండల నూతన కమిటీ ఎన్నిక




**తల్లాడ /పిబ్రవరి25(జర్నలిస్ట్ వార్త):**
తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామం లో, బ్రదర్ కె.వి ఇస్రాయిల్ ఆధ్వర్యంలో మంగళవారం మండల టి సి సి నూతన స్త్రీల కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి సుదర్శన్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ క్రైస్తవులందరూ ప్రేమ ఆప్యాయతలతో కలిసి మెలిసి ఉండాలని వాక్యాన్ని ప్రకటించారు, అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది,తల్లాడమండల నూతన అధ్యక్షురాలుగా దగ్గుపాటి దేవదనమ్మ, ఉపాధ్యక్షురాలుగా పి బేబీ, సెక్రటరీ సంఘసాని సునీత, ట్రెజరరీ గుంటి ప్రమీల, గొల్లమందల పద్మ, సలహాదారులుగా, గొల్లమందల దేవకరణ, స్థానిక సేవకులు విశ్వాసులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి





**భూపాలపల్లి/పిబ్రవరి25(జర్నలిస్ట్ వార్త):**
భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మంగళవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోరికొత్తపల్లి మండలం, చిన్నకోడేపాక గ్రామ వాస్తవ్యులు,బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు శైలజా ప్రకాష్ రెడ్డి మేనత్త కీ.శే బైరి కమలమ్మ కుటుంబ సభ్యులను,రేగొండ మండలం రూపిరెడ్డి పల్లి గ్రామ వాస్తవ్యులు, రిపోర్టర్ మద్ది బిక్షపతి తండ్రి కీ.శే మద్ది ఐలుమల్లు కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. అనంతరం చిట్యాల మండలం,చల్లగరిగ గ్రామ వాస్తవ్యులు కీ.శే.దూదిపాల రాజిరెడ్డి కుటుంబ సభ్యులను,మొగుళ్ళపల్లి మండల వాస్తవ్యులు కీ.శే బండారి భీమయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను కలిసి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపినట్లు వివరించారు. మొగుళ్ళపల్లి రైతు కీ.శే అరికాంతపు రాజు అప్పుల బాధతో ఉరివేసుకుని మరణించగా వారి ఇంటికి వెళ్ళి, పరామర్శించి, వారి యొక్క పరిస్థితిని మాజీ మంత్రి వర్యులు,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు గారితో వివరించి, బిఆర్ఎస్ పార్టీ ద్వారా, ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందేలా చూస్తామని, కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారి వెంట బిఆర్ ఎస్ పార్టీ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయం



**- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



నిజామాబాద్/ఫిబ్రవరి 25(జర్నలిస్ట్ వార్త): పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఉట్కూరి సురేందర్ రెడ్డి గెలుపు ఖాయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడు మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాల ప్రైవేట్ టీచర్లతో సమావేశమైనారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన టీచర్లతో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ మెదక్ - నిజామాబాద్ -కరీంనగర్ - ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉట్కూరి సురేందర్ రెడ్డికి తమ ఓటును వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆదరించి గెలిపిస్తేనే తమకున్న సమస్యలు తీరుతాయన్నారు. ఇప్పటివరకు పట్టభద్రులు ఎదుర్కొంటున్న కష్టనష్టాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేందర్ రెడ్డి నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తారని చెప్పారు. గత ప్రభుత్వాలు గతంలో పట్టభద్రులను సమస్యలు పట్టించుకున్న పాపాన పలేదన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం అన్ని రకాలుగా ప్రణాళికలు చేస్తోందన్నారు. నిరుద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేయాల్సిగా అవకాశం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించి పంపిస్తేనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు. మంగళవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ అధ్యక్షతన నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బలపరుస్తూ విస్తృతంగా ప్రచారం చేశారు. వారి వెంట ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలను అప్ డేట్ లోఉండాలి

**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి**




ఖమ్మం/ఫిబ్రవరి25(జర్నలిస్ట్ వార్త):
వ్యాధి నిరోధక టీకాల అప్ డేట్ లోఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయిఅన్నారు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం మంగళవారం ఖమ్మం స్థానిక ఐ డి ఓ సి సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి హాజరై మాట్లాడుతూ ఈ ఆప్స్ ఎప్పటికప్పుడు ఫార్మాసిస్ట్, ఏ ఎన్ ఎం లు అప్ డేట్ చేస్తూ వ్యాధి నిరోధక టీకాలు అందించాలని వాటిలో ఏదైనా సమస్య ఉంటే ఎస్ ఎం ఓ ని అడిగి అనుమానలు నివృత్తి చేసుకొని కార్యక్రమాన్ని నూరు శాతం విజయవంతం చేయాలని కోరారు. అసంక్రమణ వ్యాదులు నియంత్రణ కార్యక్రమం, మాతా శిశు సంక్షేమం, లెప్రసీ నివారణ కార్యక్రమం ఇచ్చిన లక్ష్యలను మార్చి నెలాకరు వరకు సాధించాలని ఆమె తెలిపారు. తదనంతరం రాష్ట్ర అధికారిని డాక్టర్ జోష్నా, ఎస్ ఎం ఓ డాక్టర్ మురారీ శిక్షణ కార్యక్రమం అందించారు. ఈ కార్యక్రమంలో డీప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ సైదులు, డాక్టర్ చందునాయక్, డాక్టర్ రామారావు,ఎయిడ్స్, లెప్రసీ డాక్టర్ వెంకటరమణ సిబ్బంది పాల్గొన్నారు.

# శివరాత్రి పర్వదినాన్ని శాంతిభద్రలతో జరుపుకోవాలి

## -ఎస్సై డి. హరిత



**కల్లూరు/ఫిబ్రవరి25(జర్నలిస్ట్ వార్త):** శివరాత్రి పర్వదినాన్ని శాంతిభద్రలతో జరుపుకోవాలని ఎస్సై డి. హరిత అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ మండల పరిధిలో పుల్లయ్య బంజర్ అప్పయ్య స్వామి దేవాలయం, రావికంపాడు లో గల గంగమ్మ దేవాలయాలయాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని తెలిపారు. శివాలయాలు అంగరంగ వైభవంగా ముస్తాబైన శివపార్వతుల కళ్యాణాలు జరుగుతున్న సమయంలో రాత్రి వేళలో కొంతమంది భక్తులు భక్తిశ్రద్దలతో స్వామివారి కల్యాణం తిలకిస్తూ ఉంటారు. శివరాత్రి సందర్భంగా హిందువులు చాలావరకు జాగారం చేయుటకు ఆధ్యాత్మిక చింతనతో భక్తిశ్రద్ధలతో రాత్రిళ్ళు జాగారం చేస్తూ ఉంటారు. అదే సమయంలో కొంతమంది పోకిరి వేషాలు వేస్తూ ఆలయ ప్రాంగణాలలో విచిత్రమైన చేష్టలు చేస్తూ తిరుణాలలో తిరుగుతూ భక్తులను నానా ఇబ్బంది పెడుతున్న సందర్భాలు చాలా జరిగాయని వాటిని పునరావృతమైతే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజలు,స్వచ్ఛంద సేవా సంస్థలు వారు, వాలంటరీలు అందరూ ఏకమై ఇలాంటి వారిని అదుపులో ఉంచటం మంచిదన్నారు. భక్తులకు అసౌకర్యాన్ని కలిగించివరిని గుర్తించి వారికి సమాచారం అందిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.ద

# శివరాత్రికి ముస్తాబైన

## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం



రాయపర్తి/ఫిబ్రవరి 25(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీ కి చెందిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం శివ కళ్యాణ మహోత్సవానికి ముస్తాబైనట్లు ఆలయ కమిటీ చైర్మన్ బందేల బాలరాజు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని శివపార్వతుల కల్యాణాన్ని తిలకించాలని అన్నారు.

# కనక గిరి గుట్టలలో విరభద్ర స్వామి

# కళ్యాణం మహోత్సవం





పెనుబల్లి/ఫిబ్రవరి25(జర్నలిస్ట్ వార్త): మహాశివరాత్రి పురస్కరించుకొని కనిగిరిగుటలో వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. తల్లాడ అటవీ రేంజ్ పరిధి లో పెనుబల్లి మండలానికి 10 కి లో మీటర్లు దూరం లో ఉన్నా తాళ్లపెంట గ్రామ పంచాయితీ మీదుగా రిజర్వ్ పార్వస్ట్ లో సుమారుగా 25 కిలోమీటర్లు ఎత్తన కొండల పైన కాకతీయుల కాలం నాటి వీరబద్ర స్వామి గుడి నిత్యం నీటి తో కళకళ లాడే పల్లెర్ల బావి కలదు.

ఈ కనక గిరి ఫారెస్ట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని తల్లాడ అటవీ రేంజ్ పరిధిలో ఉన్నది ఇందులో కల్లూరు, పెనుబల్లి, చద్రుగొండ, జూలూరు పాడు, ఏనుకూరు మండలాల పరిధిలో సుమారుగా 14వేల 300 హెక్టార్ల లో ఈ ఫారెస్ట్ విస్తరించి వుంది. కొండపైన 530 మీటర్ల ఎత్తులో వున్నా రాతిలో ఉన్నా శాశ్వత వనరుగా నిత్యం నీరు ఉండే పల్లెర్ల బావి ఇక్కడ విశేషం.

ఈ బావిలో మందు వేసవి లో కూడా సంవృద్ధి గా నీరు ఉంటుంది

చుట్టూ ఎత్తైన కొండలు దట్టమైన అడవి ప్రాంతం ఆహ్లాదకరమైన వాతావరణం జలజల పారే జలపాతాలు పక్షులు కిలకిల రాగాలు పకృతి సోయగాలతో తల్లాడ మండలం ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని కనకగిరి ఫారెస్ట్ లో సోయగాల నడుమ





వీరభద్ర స్వామి ఆలయం మహాశివరాత్రి పురస్కరించుకొని మూడు రోజులు పాటు అభయ అరణ్యం లో మహా శివుని కాలాణ్యం కనుల పండుగ జాతర మహోత్సవాలకు ముస్తాబు అవుతు భక్తులకు ఆహ్వానం పలుకుతుంది. కాకతీయ కాలం నాటి రాతి కట్టడాలు వన్య ప్రాణులు, ఎంతో చారిత్రాత్మక కట్టడాలు, ఆకుపచ్చని కొండలతో ఆకాశాన్ని తాకుతున్నాయా అని తలపించే ఎత్తయిన కొండలు. కాకతీయుల కాలం నాటి కళ కండాలు , కాకతీయుల కాలం నాటి కట్టడాలు ఈ కనక గిరి పారెస్ట్ లో ని విశేషాలు. ఇక్కడ వెంచేసిన విరభద్ర స్వామి గుడి ప్రత్యేకతలు కోరిన కోరికలు తీర్చే బోలా శంకరుడుగా పేరు గాంచిన విరభద్రుని గుడి కాకతీయుల కాలం నాటి గుడిగా పేరొందినది ఈ విరభద్ర స్వామి గుడి కి వెళ్ళాలి అంటే ఎత్తన మూడు కొండలు పైకి కాలి నడకన లేదా జీప్ ద్వారా కానీ చేరుకో వచ్చు.

సుమారు గా ఈ గుడి సుమారుగా 40 ఎకరాలు పారెస్ట్ పరిధిలో ఉంటుంది.సుమారు గా 55 గుట్టలు కలిగిన ఈ కనక గిరి గుట్టలు కాకతీయ కాలం నాటి సిదిలమైన కొటలు, ద్వారాలు, రాతి కట్టడాలు, పారె-స్ట్ వారు ఏర్పాటు చేసిన టవర్ పాయింట్ ఎక్కి చుస్తే పకృతి సోయగాలు కనకగిరి గుట్టల లో దర్శనం ఇస్తాయి పకృతి ప్రేమికులకు ఆహ్లాదకరన్నిస్తాయి.



# ధైవ భక్తి కలిగి ఉండాలి



**రాయపర్తి/ఫిబ్రవరి 25(జర్నలిస్ట్ వార్త):** ప్రతి ఒక్కరూ దైవ భక్తి నీ కలిగి ఉండాలనీ కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గణేష్ కుంటా తండా గ్రామంలో దుర్గమ్మ తల్లి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఝాన్సీరాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి అనుగ్రహం ప్రజల అందరికి లభించాలని అన్నారు.ఆధ్యాత్మిక వేడుకలు మన సంస్కృతి సంప్రదాయాలను మరింత గొప్పగా నిలబెడతాయి. దేవతామూర్తుల పూజల ద్వారా మన మన శాంతి పెరుగుతుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు కోతి కళ్యాణ్,రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఏసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మాందాటి సుదర్శన్ రెడ్డి, చిర్ర మల్లయ్య, ఎండి అఫ్రోజ్, ఎండీ నయీమ్, మచ్చ నిలయ్య,ఎనగందుల మురళి, ఇల్లందుల భగవాన్, కందికట్ల రాజయ్య, మచ్చ రమేష్,మునావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

## - నియోజవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



**రాయపర్తి/ఫిబ్రవరి 25(జర్నలిస్ట్ వార్త):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలసి కట్టుగా పని చేసి రాబోయే ఎన్నికల్లో విజయం సాధించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని,పని చేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,మాజీ రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి,యూత్ అధ్యక్షుడు కోతి కళ్యాణ్,రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఏసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మాందాటి సుదర్శన్ రెడ్డి, చిర్ర మల్లయ్య, ఎండి అఫ్రోజ్, ఎండీ నయీమ్, మచ్చ నిలయ్య,ఎనగందుల మురళి, ఇల్లందుల భగవాన్, కందికట్ల రాజయ్య, మచ్చ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# బాదిత కుటుంబాలని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ





చిట్యాల/ఫిబ్రవరి25(జర్నలిస్ట్ వార్త):భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలం చల్లగరిగ గ్రామ కాంగ్రెస్ పార్టీ నేత దూదిపాల రాజిరెడ్డి ఇటీవల మృతి చెందారు. కాగా, విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గ్రామ కాంగ్రెస్ నేతలతో కలిసి మంగళవారం వారి ఇంటికి వెళ్లి రాజిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రాజిరెడ్డి చిత్ర పటం వద్ద పూలు వేసి నివాళులర్పించారు. ధైర్యంగా ఉండాలని, ఎల్లవేళలా అండగా ఉంటానని వారి కుమారుడు వాసుదేవరెడ్డి కి ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అక్రమార్కులలో కాంగ్రెస్ పార్టీకి చెందినవారు ఎవరూ లేరు

## - కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నాలు చెయ్యొద్దు - అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## - అన్నారం గ్రామంలో సమావేశమైన కాంగ్రెస్ నాయకులు



పర్వతగిరి/ఫిబ్రవరి 25(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ యాకూబ్ షా వలి బాబా దర్గాలోని అక్రమార్కులకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పర్వతగిరి కాంగ్రెస్ నాయకులు తేల్చి చెప్పారు. మంగళవారం పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సమవేశమైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తలనీలాల అక్రమానికి పాల్పడ్డ వారిలో ఒకరు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారని ప్రచారం చేస్తున్నారని అన్నారు. అందులో ఏ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కాదని స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ నిజాయితీపై బురదజల్లే ప్రయత్నం చేస్తే సహించే ప్రసక్తే ఉండదని హెచ్చరించారు. దోషులను శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు చెందిన భక్తులు దర్గాకు అధిక సంఖ్యలో పాల్గొంటారు. తమ మొక్కులని చెల్లించే క్రమంలో భాగంగా తలనీలాలు సమర్పిస్తారు. అలాంటి భక్తులు సమర్పించిన తలనీలాలను దర్గా అధికారులు కొంతమంది దళారులతో కుమ్మక్కై తలనీలాలను అమ్ముకుని లక్షల రూపాయలు సొమ్ము చేసుకున్నారనే సంఘటన ఇటీవల పర్వతగిరి మండల పరిధిలో ప్రచారము అవుతుంది. అలా భక్తులు సమర్పించిన తలనీలాలు అక్రమంగా అమ్ముకున్న వారిపై, కొన్న వారిపై, సంబంధిత అధికారులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, అరెస్టు చేయాలన్నారు. అక్రమార్కులు దోపిడీ చేసిన ప్రతి రూపాయిని వాక్ఫ్ బోర్డుకు తిరిగి చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్నారం షరీఫ్ యాకోబు షావలి దర్గ ప్రసిద్ధిగాంచింది. రాష్ట్రవ్యాప్తంగా కులాలు, మతాలకు అతీతంగా భక్తులు వచ్చి దర్గా వద్ద మొక్కులు చెల్లిస్తారు. అలాంటి దర్గాలో అక్రమాలు జరిగాయంటే దర్గాతో పాటు అన్నారం ప్రజాలకు అవమానకరమేనని వారు భావించారు. తలనీలాలను ప్రభుత్వ నిబంధన ప్రకారం టెండర్ వేసి తలనీలాలను వేలంపాట ద్వారా అమ్మవలసిన వెంట్రుకలను దర్గాలో విధులు నిర్వర్తించే అధికారులు దళారులతో కుమ్మక్కై జిల్లా అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే దర్గా అధికారులు దళారులతో కుమ్మక్కై 60 లక్షల రూపాయలను కాజేసిన పరిస్థితి తలెత్తిందని అన్నారు. అక్రమానికి పాల్పడిన ప్రతీ ఒక్కరిపై వక్ఫ్ బోర్డు అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

### వక్ఫ్ బోర్డు అధికారులు ఏం చేస్తున్నారు?

దర్గాలో బాధ్యతగా విధులు నిర్వర్తించాల్సిన అధికారులు కొంతమంది దళారులతో చేతులు కలిపి దర్గా ఆదాయాన్ని కాజేసి 60 లక్షల రూపాయలు నష్టం చేసినట్లు అన్నారం గ్రామస్తులు వక్ఫ్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారిపై చర్యలు తీసుకోకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇటీవల దర్గాకు చెందిన సూపరింటెండెంట్ వ్రాతపూర్వకంగా వక్ఫ్ బోర్డు అధికారులకు అక్రమార్కుల పేర్లు పొందుపరిచి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. అక్రమానికి పాల్పడ్డవారు ఎవరైనా సంగతి తెలియకపోతే విచారణ చేస్తున్నారేమో అందువల్లే సమయం పడుతుందని భావించవచ్చు. ఎవరైనా సంగతి పేర్లతో యుక్తంగా సూపరింటెండెంట్ తెలిపినప్పటికీ వారిపై చర్యలు తీసుకోకుండా ఆలస్యం చేస్తున్న కారణంగా వక్ఫ్ బోర్డు ఉన్నతాధికారులపై అనుమానించాల్సిన సందర్భం చోటు చేసుకునే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. తక్షణమే అక్రమానికి పాల్పడి లక్షల రూపాయలు సొమ్ము చూసుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఈ పరిస్థితి మరింత ఉద్రిక్తతంగా మారుతుందని సూచించారు. వారి వెంట మండల స్థాయి ముఖ్య నాయకులు, అన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.